సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
సోమవారం 8 జూలై 2024
పేజీలు : 8

## ఆపరేషన్ ముస్కాన్ ద్వారా జిల్లాలో 30 మంది బాలకార్మికులను రెస్క్యూ

★ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జులై 07): జులై 1 నుండి మొదలైన ఆపరేషన్ ముస్కాన్ -10 కార్యక్రమం ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 30 మంది బాలకార్మికులను రెస్క్యూ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. తప్పిపోయిన పిల్లలతో పాటుగా బాలకర్మికులుగా పనిచేస్తున్న చిన్నారులు మరియు అక్రమ రవాణా కు గురి అవుతున్న చిన్నారులను గుర్తించి వారిని రక్షించి పునరావాసం కల్పించడమే ఆపరేషన్ ముస్కాన్-10 ముఖ్య లక్ష్యం అన్నారు. జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ జులై 1 రోజు మొదలయి 31 జులై వరకు కొనసాగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా సబ్ డివిజన్ వారీగా లేబర్, ఉమెన్ - చైల్డ్ వెల్ఫేర్, ఎన్జిఓస్ మరియు పోలీస్ అధికారులతో కలిపి 3 టీం లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మిగతా 2లో

# సమస్యలకు నిలయాలుగా సంక్షేమ హాస్టల్‌లు

- సమస్యలు ఫుల్ వసతులు నిల్
- సంక్షేమ హాస్టల్లో వసతులు సరిగ్గా లేక, నరకయాతన అనుభవిస్తున్న విద్యార్థిని విద్యార్థులు
- చదువుల కంటే సమస్యలే ఎక్కువ
- సమస్యలపై హాస్టల్ సిబ్బంది స్పందించకపోవడంతో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం
- పేద విద్యార్థిని విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న
- స్పందించని ప్రజా ప్రతినిధులు, అధికారులు



కుల్కచర్ల మేజర్ న్యూస్ (జూలై07):సంక్షేమ హాస్టల్లు సమస్యలకు నిలయాలుగా కొలువుదీరాయి. పేద విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత చదువులు అందించాలని లక్ష్యంతో ప్రభుత్వాలు సంక్షేమ హాస్టలను ఏర్పాటు చేశాయి.కానీ దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించలేదన్న చందనంగా సంక్షేమ హాస్టలపై ఉన్నతాధికారుల పరిరక్షణలోపం ప్రజాప్రతినిధుల సందర్శనలు లేకపోవడంతో సంక్షేమహాస్టల్లో విద్యార్థిని విద్యార్థులు ఆత్మహత్యాయత్నం చేసుకునేంత సమస్యలు నెలకొన్నాయి. ఉమ్మడి మండలంలో ముజాహిద్ పూర్ గ్రామంలో ఒక బీసీ హాస్టల్ ఒక ఎస్టి హాస్టల్, మండల కేంద్రంలో ఒక బీసీ హాస్టల్ ఒక ఎస్టీ హాస్టల్,కస్తూర్బా గాంధీ పాఠశాల,రాంపూర్ గ్రామంలో గిరిజన ఆశ్రమ పాఠశాల, మరికల్ గ్రామంలో ఎస్సీ సంక్షేమ హాస్టల్, కొత్తపల్లి గ్రామంలో గిరిజన ఆశ్రమ హాస్టల్, అంతారం గ్రామంలో సంక్షేమ హాస్టల్, బండవెల్లికి చాలా గ్రామంలో గిరిజన గురుకుల పాఠశాల ఆశ్రమ పాఠశాల ఉన్నాయి. కానీ ఈ సంక్షేమాష్టలను ఉన్నతాధికారులు ఎవరు సందర్శించకపోవడంతో ఉన్నత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సంక్షేమ హాస్టల్ సమస్యలకు నిలయాలుగా మారుతున్నాయి. హాస్టల్లోవార్డెన్ లో ఇష్టానుసారంగా విధులు నిర్వహించడంతో విద్యార్థుల బాధలు చెప్పుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.ఉన్న తాధికారులకు నెల నెల పిల్లల పొట్టలు కొట్టి ముడుపులు చెల్లించడంతో వారు సంక్షేమాష్టలను సందర్శించలేరు. దీంతో సంక్షేమ హాస్టల్ అవార్డులు తమ హిస్టరీ ఇచ్చిన విధులు నిర్వహిస్తూ సమస్యలను నిలయాలుగా మారుస్తున్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు చదువుతున్న పాఠశాలల్లో అనేక సమస్యలు నెలకొన్నాయి అయినా వార్డెన్లు ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో విద్యార్థిని విద్యార్థులుసంక్షేమ హాస్టల్లో ఉండే కంటే చనిపోవడం మేలని ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. సంక్షేమ హాస్టల్ పై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో విద్యార్థులకు నీళ్ల చారు పురుగుల అన్నం పెడుతున్నారు. విద్యార్థిని విద్యార్థులకు మేను ప్రకారం వస్తువులు అందజేయాలి కానీ హాస్టల్లో వార్డెన్ లు తమ చేతివాటన్ని ప్రదర్శిస్తూ విద్యార్థిని విద్యార్థుల పొట్ట కొడుతున్నారు. సమాజంలను కొంతమంది పేరుగాంచిన వ్యక్తులను మంచిగా చేసుకొని తమ ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తూ విద్యార్థులను ఇబ్బందులు పెడుతూ ఇదేంటని ప్రశ్నించిన విద్యార్థిని విద్యార్థులను వారు దండిస్తున్నారు. ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణ లోపం ఉన్న తదితరుల పరిరక్షణ శాపం కారణంగా విద్యార్థులు నరకయాతన అనుభవిస్తున్నారు.ఇప్పటికైనాఉన్నతాధికారులు స్పందించి సంక్షేమ హాస్టల్ లపై తనిఖీలు నిర్వహించి బాధ్యులైన వార్డెన్ లపైకఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థిని విద్యార్థులు కోరుతున్నారు.

## ప్రపంచంలోని అన్ని దేశాలు భారతీయ సంస్కృతిని ఆచరిస్తున్నాయి

- గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ - భగవద్గీత 89 భాషలలో అనువాదింపబడిందని ఇది మన దేశానికే గర్వకారణం : గవర్నర్ - ఇస్కాన్ సంస్థ ఏర్పాటు చేసిన జగన్నాథున్ని దర్శనం చేసుకున్న గవర్నర్ - భారతీయ సంస్కృతి, సంస్కరణల పట్ల ఇస్కాన్ సంస్థ చేస్తున్న సేవలు ప్రశంసనీయం : ఎంపి ఈటెల రాజేందర్



మేడ్చల్, మేజర్ న్యూస్ (జులై 7) : ప్రపంచ దేశాలు సైతం భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు గొప్పవని ఇతర దేశాలు సైతం భారతీయ సంస్కృతిని గౌరవిస్తున్నాయని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ తెలిపారు. మేడ్చల్ పట్టణం కిష్టాపూర్ రోడ్డులోని ఓం శివ సాయి ఫంక్షన్ హాల్లో ఇస్కాన్ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ ఇస్కాన్ సంస్థ ఏర్పాటు చేసిన జగన్నాథున్ని దర్శనం చేసుకున్నారు. అనంతరం గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ మాట్లాడుతూ ప్రపంచంలోని అన్ని దేశాలు భారతీయ సంస్కృతిని ఆచరిస్తుంటే భారతదేశంలో మాత్రం పాశ్చాత్య పోకడలను అనుసరిస్తున్నారని ఇది ప్రమాదకరమైన విషయమన్నారు. భగవద్గీత 89 భాషలలో అనువదింపబడిందని ఇది మన దేశానికే గర్వకారణం అన్నారు. భారతదేశ సంస్కృతి గురించి పిల్లలకు చిన్నప్పటి నుంచే తెలియజేయాలని ప్రజలకు సూచించారు. మేడ్చల్ పట్టణంలో ఇస్కాన్ సంస్థ చేస్తున్న సేవలు అమోఘమని, జగన్నాథ రథయాత్రకు ఇస్కాన్ సంస్థ తన వంతు కృషి చేస్తుందని పేర్కొన్నారు. మిగతా 2లో

## ఈస్ట్ సూరజ్ నగర్ కాలనీలో నూతన కమ్యూనిటీ హాల్ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (జులై 07) : తుర్కయంజాల్ మున్సిపాలిటీని ఆదర్శవంతమైన మున్సిపాలిటీ గా తీర్చిదిద్దుతామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని కమ్మగూడ, 19వ వార్డు ఈస్ట్ సూరజ్ నగర్ కాలనీలో నూతన కమిటీ హాల్ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ప్రతి గ్రామం అభివృద్ధిలో ఎక్కడేసినా గొంగ్గడి అక్కడే అన్నట్టుగా మారిందని, మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి మౌలిక వసతులు కల్పించకుండా ప్రజా ధనాన్ని దోచుకు తిన్నరన్నారు.నేటి నుండి నియోజకవర్గం ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు కల్పిస్తూ కంటికి రెప్పలా కాపాడుతానని, తుర్కయంజాల్ మున్సిపాలిటీ ని అభివృద్ధి లో గ్రీన్ సిటీ గా తీర్చిదిద్దుతానన్నారు. మున్సిపాలిటీ ప్రజలకు తనవంతు పూర్తి సహాయ సహకారలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి, టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, కమీషనర్ అమరేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు, కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐల్లయ్య, స్థానిక కౌన్సిలర్ నారని కవిత శేఖర్ గౌడ్, కుంట గోపాల్ రెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, తాటిచెట్టి అశోక్ గౌడ్, కొంతం వెంకట్ రెడ్డి, కాలనీ అధ్యక్షుడు నాగిరెడ్డి, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అనుమతులు ఉన్న వెంచర్‌లోనే ప్లాట్‌లు కొనుగోలు చేయాలి



## -స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



శంకర్‌పల్లి, మేజర్‌న్యూస్ (జూలై 7) ః ప్రభుత్వ అనుమతులు ఉన్న వెంచర్‌లోనే ప్లాట్లు ఇల్లు కొనుగోలు చేయాలని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ తెలిపారు. ఆదివారం శంకర్‌పల్లి మండలం చందిప్ప గ్రామ శివారులోని వివంటా గ్రీన్ మెడోస్ చైర్మెన్, వెస్టజోన్ బిల్డర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ నిఖిల కన్స్ట్రక్షన్ డెవలపర్స్(ఎన్‌సీడీ) యాజమాని శ్రీనివాసరావు నిర్మించిన ప్లాట్లు యొక్క బ్రోచర్లను చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో నకిలీ డెవలపర్స్ వల్ల ప్రజలు మోసపోతున్నారని అలాంటి మోసాలు ప్రజలు కాకుండా నాణ్యతతో నిర్మిస్తున్న, ప్రభుత్వ అనుమతులతో ఏర్పాటు చేస్తున్న వెంచర్‌లోని ప్లాట్లను కొనుగోలు చేయాలని సూచించారు. హైదరాబాద్‌కు గంట వ్యవధిలో ప్రయాణించే వికారాబాద్ ప్రాంతాన్ని కూడా ఇలాంటి డెవలపర్స్ వచ్చి ప్రాంతాన్ని అభివృద్ధిలోకి తీసుకురావాలన్నారు. నిఖిల కన్స్ట్రక్షన్ సంస్థ యాజమాని శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ.... ప్రస్తుతం ఇప్పటి వరకు మోకిలా గ్రామంలో మూడు ప్రాజెక్టులు పూర్తి అయ్యాయని మూడు ప్రాజెక్టులు కూడా విజయవంతంగా చేశామని వినియోగదారులకు నాణ్యమైన కట్టడాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్మించి ఇవ్వడమే తన లక్ష్యమని తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి తొండ రవి, బిర్లా సురేష్, భీం భరత్, ఉదయ్‌మోహన్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, అడివయ్య, దేవుల నాయక్ తదితరులు ఉన్నారు.

సూర్య

సోమవారం
8 జూలై 2024

# రియాల్టర్ మాఫియా నుండి ప్రభుత్వ భూములను కాపాడండి

- పేదలకు న్యాయం చేయండి
- సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు మల్లేష్ పటేల్, బిజెపి మండల అధ్యక్షులు రాఘవేందర్

పూడూరు,మేజర్ న్యూస్(జూలై 07):–ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు బిజెపి సీనియర్ నాయకులు మల్లేష్ పటేల్,మండల పార్టీ అధ్యక్షులు రాఘవేందర్ అన్నారు.మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 99 లో అక్రమంగా ఫేక్ ఎక్స్ ఆర్మీ సర్టిఫికెట్లు పెట్టి సుమారుగా 75 ఎకరాల భూమిని అమ్ముకోవాలని చూస్తున్నా అధికార పార్టీ మాజీ సర్పంచ్ గ్రామానికి సంబంధించిన పేద ప్రజల దగ్గర ప్రభుత్వ భూమిని భూమిని 5–10 నుండి లక్షల వరకు కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు.మండల పరిధిలోని మన్నెగూడ చౌరస్తాలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఫేక్ ఆర్మీ అధికారుల సర్టిఫికెట్లు పెట్టి భూమిని రెండు కోట్లకు ఒక ఎకరా చొప్పున హైదరాబాద్ వారికి అమ్ముతూ కోట్ల రూపాయలు అధికార పార్టీ నాయకులు అడ్డదిడ్డంగా సంపాదిస్తున్నారని అన్నారు.ప్రభుత్వ పెద్దలతో లాలూచీపడి వారి అండదండలతో చిలరేగి పోతున్నారని, బిజెపి పార్టీ తరపున పేదల పక్షాన ఎంతటి పోరాటానికైనా తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఎన్కేపల్లి గ్రామ పరిధిలోని గల 99 సర్వేనెంబర్ న్యాయ విచారణ వెయ్యాలని ప్రభుత్వాన్ని బిజెపి పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. రిటైర్ అయిన ఆర్మీ అధికారుల నుండి సర్టిఫికెట్లు ఐదు లక్షలకు వారితో ఒప్పందం కుదుర్చుకొని సర్టిఫికెట్లు అమ్మిన ఆర్మీ అధికారులను కూడా విచారించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. రియల్ ఎస్టేట్ మాఫియాకి పూడూర్ తాసిల్దార్ కార్యాలయం గతంలో పనిచేసిన అధికారులకు లక్షల్లో ముడుపులు ఇచ్చి రికార్డులు మార్చారు ధరణి వచ్చిన తర్వాత వారి పేర్లను ఆన్లైన్లో ఎక్కించారు వాటిపై ఎన్ఓసికి జిల్లా కలెక్టర్ కు అప్లై చేసినారని ఆరోపించారు.భూముల్లో ఆశ్చర్యపరిచే విషయం ఏమిటంటే 1994 %ఽ% 95



ఖస్ర పానీలో 99 సర్వే నెంబర్లు 109 ఎకరాల భూమి ఉంది 1995లో భూమిలేని నిరుపేదలకు పట్టా సర్టిఫికెట్లు ఇచ్చారనీ రెవెన్యూ రికార్డు ప్రకారం సర్వే నెంబర్లు మిగులు భూమి లేదన్నారు.2018 సంవత్సరంలో ఏకంగా 99 సర్వే నెంబర్లలో 185 ఎకరాల ఇలా పెరిగిందో చెప్పాలని అధికారులను కోరారు.రైతులకు ఇచ్చిన సర్టిఫికెట్లు ఉండంగా ఏకంగా 76 ఎకరాల భూమి పెరిగిందంటే దాని అర్థం ఏమిటని రెవెన్యూ అధికారులను జవాబు చెప్పాలని అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఉన్న కలెక్టర్ ఆఫీస్లో ఇప్పుడున్న ఆర్మీ అధికారులకు భూమి ఇచ్చినట్లు ఎలాంటి రికార్డులు లేవు. అదే విధంగా సైనిక్ బోర్డులో కూడా ఎలాంటి భూమి వివరాలు లేవని తెలిపారు రెవెన్యూ ఆఫీసులోని ఎన్కేపల్లి గ్రామానికి ఆర్మీ అధికారులకు భూమిని ఇచ్చారు. సుమారుగా భూమి విలువ 150 కోట్ల ఉంటుంది. రియల్ ఎస్టేట్ మాఫియా ప్రభుత్వ భూమికి దోచుకోవడానికి చూస్తుందనీ ప్రజలు మేలుకోవాలని సూచించారు.ఈ భూములపై సమగ్ర విచారణ చేపట్టి అర్హులైన పేదవారికి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ను ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ భూములను మోసానికి పాల్పడ్డ వారికి చట్టపైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం దీనిపై జిల్లా కలెక్టర్ కు రాష్ట్ర గవర్నర్ కు లోకాయుక్తను ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల జనరల్ సెక్రెటరీ రామచందర్ ,ఓబీసీ మండల అధ్యక్షులు మల్లేష్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, నాయకులు శివకుమార్ ,విట్టల్ ,మహేష్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ ముస్కాన్ ద్వారా జిల్లాలో 30 మంది బాలకార్మికులను రెస్క్యూ

***మొదటిపేజీ తరువాయి...*** సంతోషంగా చదు వుకుంటూ ఆటపాటలతో సాగాల్సిన చిన్నారుల బాల్యాన్ని చిదిమేస్తున్న బాలకార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాడానికి జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరు కలసి పని చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనబడితే డైల్ 100కి గాని, పోలీస్ కంట్రోల్ రూమ్ 8712670056 నెంబర్ కు గాని సమాచారం అందించాలన్నారు.

## ప్రపంచంలోని అన్ని దేశాలు భారతీయ సంస్కృతిని ఆచరిస్తున్నాయి

***మొదటిపేజీ తరువాయి...*** అనంతరం మేడ్చల్–మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ భారతదేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ ప్రజల్లో మానవ సంబంధాలు రోజు రోజుకి దిగజారుతున్నాయని ఇందుకు పాశ్చాత్య పోకడలకు బానిసలుగా మారడమే ఇందుకు కారణమన్నారు. భారతీయ సంస్కృతి,సంస్కరణల పట్ల ఇస్కాన్ సంస్థ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ నాయకుడు మురళీధర్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు విక్రంరెడ్డి, ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లకు బ్రోచర్లను పంపిణీ చేసిన నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగర ఉమెన్ సేఫ్టీ వింగ్,ఎన్.ఎస్.ఎస్.(నేషనల్ సర్వీస్ స్కీమ్)లు సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టాట్ ట్రైనింగ్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌కింద ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లకోసం ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ కార్యక్రమాన్ని నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి బుర్రా వెంకటేశం,నగర సైబర్ క్రైమ్స్ ఉమెన్ అండ్ సేఫ్టీ డి.సి.పి. దారా కవిత తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ శిక్షణ ఓరియంటేషన్ కార్యక్రమంలో ప్రత్యేకంగా ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లకు సేఫ్టీ,కమ్యూనిటీ వెల్ఫేర్,ప్రోగ్రేసివ్ డెవలప్‌మెంట్,చైల్డ్ అబూస్,డ్రగ్ అబూస్,ట్రాఫిక్ ఇష్యూస్పై కెమెరాలు తదితర అంశాలపై ప్రత్యేకంగా వారికి తగిన అవగాహన కల్పిస్తారు.

### ఏబిసిడి వర్గీకరనే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ పోరాటం : ముక్కెర్ల లాలయ్య



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మాదిగలకు జనాభా ప్రాతిపదికన 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని లక్ష్యంతో ఏబిసిడి వర్గీకరణ లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని మాదిగ జర్నలిస్ట్ ఫోరం జాతీయ నాయకులు ముక్కెర్ల లాలయ్య, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల బాబు అన్నారు. ఆదివారం ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సాయి నగర్ లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మేడే సంజీవ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ అంతిమ లక్ష్యం మాదిగలకు వారి జనాభా ప్రాతిపదికన ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఉద్యోగాలు, ఇతర అవకాశాలను భారత రాజ్యాంగం కేటాయించిన రిజర్వేషన్ల ప్రాధిపదికన అందించాలన్న సంకల్పంతో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేపడుతున్న పోరాటం న్యాయపరమైందన్నారు. 30 ఏళ్ల ఎమ్మార్పీఎస్ సుదీర్ఘ పోరాటంలో వికలాంగులు వృద్ధులు పొందుతున్న పెన్షన్లతో పాటు అనేక సామాజిక కార్యక్రమాల్లో ఎమ్మార్పీఎస్ పోరాటం సత్ఫలితాలను ఇచ్చిందన్నారు. అధికార ప్రభుత్వాలు తమ ఉనికిని చాటుకునేందుకు మాదిగలను కేవలం ఓటు బ్యాంకు గానే ఉపయోగించుకుందే తప్పా వారికి చెందాల్సిన సంక్షేమ పథకాలను ఇతర అవకాశాలను అమలుపరచడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్నికల ముందు మాదిగలకు ఇచ్చిన హామీని ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పార్లమెంటులో ఏబిసిడి వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి 12శాతం రిజర్వేషన్లు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని ఇచ్చిన మాటకు కట్టుబడిగా ఉండేలా వచ్చే పార్లమెంటు సమావేశాలు ఏబిసిడి వర్గీకరణ ఆమోదించి అమలుపరిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. మోడీ ప్రభుత్వం ఆ దిశగా ముందుకు సాగాలని, మాదిగల ఆత్మగౌరవాని, ఆత్మస్థైర్యాన్ని పరీక్షించరాదని హితవు పలికారు. గత ప్రభుత్వాలు మాదిగల ఇచ్చిన హామీలను పూర్తిగా తుంగలో తొక్కాయాని ఇదే కనుక పునరావృతమైతే మాదిగల తిరుగుబాటు కొత్తేమీ కాదని హెచ్చరించారు. ఏబిసిడి వర్గీకరనే అంతిమ లక్ష్యంగా సాగుతున్న ఉద్యమంలో మాదిగలు ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ దండోరా మేడ్చల్ జిల్లా అధ్యక్ష ఉపాధ్యక్షులు జి. మల్లికార్జున్ ఎం.శ్రీను, బీ ఆర్ ఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబ శివా రెడ్డి, కేసీఆర్ అభిమాన సంఘం అధ్యక్షుడు జలగం చంద్రయ్య, కార్యకర్తలు భారతి, లక్ష్మి, జహంగీర్, ఉప్పలయ్య, ఏం.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో ఘనంగా ఎమ్మార్పీస్ ఆవిర్భావ వేడుకలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 7) ఃచేవెళ్ల మండల కేంద్రంలో ఆదివారం ఎమ్మార్పీస్ 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండల అధ్యక్షుడు ఊరెనుక ప్రవీణ్‌కుమార్‌మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీస్ జెండా ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ మాట్లాడుతూ.... ఎమ్మార్పీస్ ఉద్యమం 30ఏళ్లుగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో స్థిరంగా నిలబడి పోరాటం చేస్తుందన్నారు. ఇన్నేళ్ల పోరాటంలో మాదిగ జాతికి ఆత్మగౌరవం, స్థిరత్వం, నాయకత్వం, ఆస్థిత్వం గుర్తింపుతో పాటు మొదటి దశలో 25వేల ఉద్యోగాలు లభించాయన్నారు. తెలంగాణ ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం పాటుపడిందన్నారు. ఈకార్యక్రమంలో మొయినాబాద్ మండల అధ్యక్షుడు కొండిగారి మహేందర్‌మాదిగ, షాబాద్ మండల ఇంచార్జీ చేవెళ్ల మల్లిఖార్జున్‌మాదిగ, మొయినాబాద్ గ్రామ అధ్యక్షులు తోట సంజయ్‌మాదిగ, చేవెళ్ల నాయకులు చేగూరి వెంకటయ్య ఉన్నారు.

## డికే అరుణ ఎంపిగా ఎన్నికైనా శుభ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన కోలన్ శంకర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్ ( జులై 07): బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ఎంపీగా నూతనంగా ఎన్నికైన శుభ సందర్భంగా ఆమెను హైద్రాబాద్ లోని వారి నివాసం లో బిజెపి రాష్ట్ర సీనియర్ నేత మాజీ సింగల్ విండో చైర్మెన్ కోలన్ శంకర్ రెడ్డి తోపాటు వారి బృందం ఆమెను శాలువతో సన్మానించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం గా బిజెపి నేత శ్రీ కోలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి అడ్డాను బద్దలు కొట్టిన అరుణ తారావు నువ్వు అన్నారు. ప్రదాని మోదీ దేశ మహిళలకు చట్ట సభలలో 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన గొప్ప యుగపురుషుడు అన్నారు. కార్యక్రమములో బిజెపి శ్రేణులు యాడిటరీలు పాల్గొన్నారు.

### పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు వెంటనే విడుదల చేయాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శాంతి కుమార్ డిమాండ్**



యాచారం మేజర్ న్యూస్ (జులై 07): తెలంగాణ రాష్ట్రంలో పారిశుద్ధ్య కార్మికులకు, మున్సిపల్ కార్మికులకు వేతనాలు వెంటనే విడుదల చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుప్పాల శాంతి కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలైనా వారికి జీతాలు ఇవ్వకపోవడం ఆయన తప్పు పట్టారు. గ్రామపంచాయతీలలో మాజీ సర్పంచులు అభివృద్ధి చేసిన పనుల నిధులు ఇవ్వకపోవడం వారు అప్పుల పాలయ్య పరిస్థితి ఉంది అని అన్నారు. వెంటనే నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చాలీచాలని జీతాలతో పారిశుద్ధ కార్మికులు వారి కుటుంబాలు జీవనోపాధి గడవక ఆర్థిక ఇబ్బందులకు గురవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని అన్నారు. లేనియెడల బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాలు విసిరారు.

## బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాతకు పలువురు సన్మానం



బాలాపూర్ మేజర్ న్యూస్( జులై 07): ఇండోనేషియాలోని జకార్తాలో జరిగిన మేయర్ల ఫోరం 2024 ఆహ్వాన సదస్సు ఇండోనేషియా వెళ్లి వచ్చిన బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డికి బడంగ్పేట్ బాలాపూర్ లోని మేయర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీవాసులు మేయర్ ను ఘనంగా శాలువాలతో సన్మానం చేసి పూల బొకే అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాలనీవాసులు పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నారపల్లి ఇండ్రస్ట్రియల్, ప్రతాప్ సింగారం ఫీడర్ల పరిధిలో విద్యుత్ అంతరాయం

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జులై 07) : హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారి వెంబడి విద్యుత్ లైన్ మరమ్మత్తులతో నారపల్లి ఇండస్ట్రియల్ ఫీడర్, ప్రతాప్ సింగారం ఫీడర్ల పరిధిలో విద్యుత్ అంతరాయానికి ప్రజలు సహకరించాలని ఏఈ వి.ప్రదీప్ కుమార్ కోరారు. నారపల్లి 33/11 కెవి సబ్‌స్టేషన్ పరిధిలోని హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారి సిపిఆర్ఐ గేట్ 2 నుండి అన్నోజిగూడ ఫ్లైఓవర్ బ్రిడ్జి వరకు విద్యుత్ లైన్ మరమ్మత్తులు చేయడం జరుగుతుందని, దీనితో సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహనం 2 గంటల వరకు నారపల్లి ఇండస్ట్రియల్ 11 కెవి ఫీడర్, ప్రతాప్ సింగారం 11 కెవి ఫీడర్ పరిధిలోని వెంకటాద్రి టౌన్ షిప్, చౌదరిగూడ, విజయ పూరి కాలనీ, శివాజీ నగర్, ఓయు కాలనీ, నారపల్లి ప్రాంతం, బాబానగర్, గణేష్ నగర్, దివ్యా నగర్ రోడ్డు, మహాలక్ష్మి పురం, జోడిమెట్ల ప్రాంతం, స్వర్ణగిరి కాలనీ, బాపూజి నగర్ ప్రాంతం, సాదతల్లిగూడ, కొర్రెముల గ్రామం, చౌదరిగూడ గ్రామం, వెంకటాపూర్ గ్రామం, మక్త, తెనుగూడం ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. దీనికి ప్రజలు సహకరించాలని కోరారు.

## సామాజిక సేవలో లయన్స్ క్లబ్ సేవలు ఎంతో గొప్పవి

- లయన్స్ క్లబ్ అభివృద్ధి కోసం కృషి చేస్తా
- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి

తాండూరు మేజర్ న్యూస్ (జులై 07): సామాజిక సేవలో లయన్స్ క్లబ్ సేవలు ఎంతో ఆదర్శనీగా ఉంటాయని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరులోని లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... అమెరికా లోని చికాగో లో ఓ చిన్న వ్యాపార వేతకు వచ్చిని ఆలోచన వల్ల ఏర్పడిన లయన్స్ క్లబ్ ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా రెండు వందల పైగా దేశాలలో 13 లక్షల మంది సభ్యులతో విజయవంతంగా సేవలు అందిస్తున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. డబ్బు సంపాదించడం అందరికి వస్తుందని,కానీ సంపాదించిన దానిలో ప్రజాసేవకు ఖర్చు చేయడం కొందరు మాత్రమే ముందుకు వస్తారని ఆయన అన్నారు.తాండూరు లోని లయన్స్ క్లబ్ ప్రతినిధులు అన్ని గ్రామాలలో సేవ కార్యక్రమాలు చేపట్టాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో తాండూరు, కొడంగల్ ను జంట నగరాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇదిలావుండగా వైద్య రంగంలో సేవలు అందిస్తున్న డాక్టర్




సంపత్ కుమార్,జయప్రసాద్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గ సభ్యుల తోపాటు మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న,లయన్స్ క్లబ్ జిల్లా ప్రతినిధులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మా ప్లాట్లకు రక్షణ కల్పించండి

### కుందన్ పల్లి శ్రేయపురి కాలనీ వాసులు

కీసర, మేజర్ న్యూస్ (జూలై,07): తమ ప్లాట్లను గుర్తు తెలియని వ్యక్తులు కబ్జా చేయాలని చూస్తున్నారనిదమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని కుందనపల్లికి చెందిన శ్రేయపురి కాలనీ వాసులు ఆదివారం కీసరలో విలేఖర్ల సమావేశంలో తమ ఆవేధన వ్యక్తం చేశారు. 2015వ సంవత్సరంలో కుందర్పల్లి రెవెన్యూ సర్వే నంబర్ 137లో చేసిన వెంచర్లో ప్లాట్లు కొనుగొలు చేశామని ప్లాట్ల యజమానులు తెలిపారు. అందుల్లో కొంతమంది ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించి,మున్సిపల్ అనుమతులతో ఇళ్లు కట్టుకున్నారని, ఖాళీగా ఉన్నా స్థలాని కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని కాలనీ వాసులు తెలి పారు. ప్లాట్లను కబ్జా చేయాలని యత్నించే వారిపై పోలీస్ స్టేషన్లో సైతం ఫిర్యాదు చేసినట్లు శ్రేయపురి కాలనీ వాసులు తెలియజేశారు.పైసా పైసా కూడ బెట్టి మేము ఇళ్ల స్థలాలను కొనుగోలు చేశామని మా ప్లాట్లకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని వారు కోరారు.



## భారీ దోపిడీకి అడ్డుకట్ట వేసిన ఎస్వోటీ పోలీసులు

### దుండగులను అదుపులోకి తీసుకున్న పోలీసులు



షామిర్ పేట,మేజర్ న్యూస్(జూలై,07): రియల్ వ్యాపారి వద్ద భారీగా డబ్బు ఉన్నట్లు గుర్తించారు. పలుమార్లు రెక్కీ నిర్వహించి దోపిడీకి దుండగులు పక్కా ప్లాన్ చేశారు. విషయాన్నిపసిగట్టిన ఎస్వోటీ పోలీసులు,శామీర్పేట పోలీసులు సంయుక్తంగాఆపరేషన్ నిర్వహించి దుండగులు చేపట్టబోయే దోపిడీ యత్నానికి చెక్‌పెట్టారు. మేడ్చల్ జిల్లా శామీర్పేట మండలంపోతాయిపల్లి గ్రామంలో రియల్ ఎస్టేట్‌వ్యాపారం చేస్తున్న సురభి రావు వద్దభారీగా నగదు ఉన్నట్లు గుర్తించిన దుండగులుఆయన నివాసం వద్ద మాటు వేసి దోపిడీకి సిద్దమయ్యారు. ఈవిషయాన్ని పసిగట్టిన ఎస్వోటీపోలీసులు శామీర్పేట్ పోలీసుల సహకారంతో పక్కాగా ప్లాన్ చేసి అదుపులోకి దుండగులను తీసుకున్నారు.దోపిడీకి ప్లాన్ చేసిన చింతల రామ్ రెడ్డి (సూర్య నగర్ కాలనీ ఓల్డ్ ఆల్వాల్),సలీం(నర్సపూర్, మంచిర్యాల,ఆదిలాబాద్), భూమయ్య (నర్సాపూర్ విలేజ్, కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్ట్, సిద్దిపేట), శ్రీనివాస్ (బచ్చన్నపేటజనగామ జిల్లా) వాసులుగా పోలీసులు గుర్తించివారిని విచారిస్తున్నట్లుగాసమాచారం. కాగా మరో10 మంది వరకు పరారీలో ఉన్నట్లుగాతెలుస్తుంది. దోపిడీకి వచ్చిన ముఠాకర్ణాటక రాష్ట్రానికి వచ్చినట్లు భావిస్తున్నారు. నిందితుల వద్ద నుంచి మూడు ద్విచక్ర వాహనాలను ఒక కారుతో పాటుగా కత్తులు, కటారులను పోలిసులుస్వాధీనం చేసుకున్నారు.కాగా ఈ ముఠా.. బడా బడా రియల్ వ్యాపారుల పై, సినీ నిర్మాతల పై దాడులు చేసి దోపిడీలకు ప్రణాళిక చేసినట్లు చెబుతున్నారు.

## డెంగ్యూ యమ డేంజర్

- మేడ్చల్ జిల్లాలో 64 డెంగీ కేసులు నమోదు
- గత ఏడాది జిల్లాలో 745 కేసులు
- జిల్లాలో వ్యాధి తీవ్రతకు ఇదే నిదర్శనం
- అర్బన్ ప్రాంతంలోనే అధిక కేసులు
- ఇది వర్షాకాలం – ప్రతి ఒక్కరం అప్రమత్తంగా ఉందాం
- డి.ఎం.హెచ్.వో డాక్టర్: టి. రఘు నాథస్వామి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్ 07): మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలో ఈ సంవత్సరం ఇప్పటి వరకు 64 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. అలాగే, 5 మలేరియా కేసులు కూడా నూ. జిల్లాలోని అర్బన్ ప్రాంతంలోనే ఎక్కువ కేసులు నమోదు కావటం గమనార్హం. ఇక గత సంవత్సరం జిల్లాలో 745 డెంగ్యూ కేసులు నమోదు కావటం జిల్లాలో ఈ వ్యాధి తీవ్రతకు నిదర్శనం. అయితే, ఇవన్నీ ప్రైవేట్ ఆసుపత్రుల్లో రికార్డ్ కావటం గమనించవలసిన విషయం.

**ప్రతి ఒక్కరం అప్రమత్తంగా ఉందాం:**

ఇది వర్షాకాలం.. వర్షాలు కురిసే కాలం. వర్షాల మూలంగా లోతట్టు ప్రాంతాలు, కుంటలు, గుంతల్లో నీరు నిలిచి, దోమలు పెరిగే అవకాశం ఉంటుంది. ఈ దోమల వల్ల సీజనల్ డిసీజెస్ ప్రభలే అవకాశం కూడా ఉంటుంది. ముఖ్యంగా వానాకాలంలో మలేరియా, డెంగ్యూ , చికెన్ గునియా లాంటి ప్రమాదకర సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉంది. వీటి పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.

**సీజనల్ డిసీజెస్ అర్బన్ ప్రాంతంలోనే ఎక్కువ ప్రభావం:**

మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలో మొత్తం 15 మండలాలు, 5 నియోజక వర్గాలు, జవహర్ నగర్, ఫిర్జాధి గూడ, నిజాం పేట్ లాంటి మునిసిపల్ కార్పోరేషన్ లు, తొమ్మిది మున్సిపాలిటీలు, 61 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటన్నిటిలో కలిపి దాదాపుగా అర కోటి వరకు జనాభా ఉంటుంది. ఇందులో, చర్లపల్లి, నాచారం, జీడిమెట్ల, బాలానగర్ , ఈసీఐఎల్ – మల్లాపూర్ లాంటి ఇండస్ట్రియల్ ఏరియాలలో కాలుష్యం ఎక్కువ. కాలుష్యం, పొల్యూషన్ తో దోమలు విజృంభించి సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశాలు ఎక్కువ.

**గ్రామీణ ప్రాంతంలో కేసులు తక్కువే:**

ఇక గ్రామీణ మండలాలైన కీసర, ఘట్ కేసర్ , శామీర్ పేట, మేడ్చల్ , మూడు చింతల పల్లి లాంటి మండలాల్లో జనాభా తక్కువ. వ్యవసాయం ఆధారిత జీవనం. వాతావరణ కాలుష్యం కూడా తక్కువే. దీనితో, అర్బన్ ప్రాంతంతో పోల్చుకుంటే ఇక్కడ సీజనల్ వ్యాధుల ప్రభావం తక్కువే.

**గత సంవత్సరం జిల్లాలో 745 డెంగ్యూ కేసులు నమోదు:**

గత సంవత్సరం (2023) లో జిల్లాలో 745 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. అలాగే, 5 మలేరియా కేసులు కూడానూ. ఇవి ముఖ్యంగా, అర్బన్ ప్రాంతంలోని మురికివాడలు, పారిశ్రామిక ప్రాంతాలైన బాలానగర్, జీడిమెట్ల, కుత్బుల్లాపూర్ లోని సూరారం కాలనీ, జగద్గిరిగుట్ట, కూకట్ పల్లి లోని ఎల్లమ్మ బండ, ఉప్పల్ మండలంలోని బోడుప్పల్ , చిలుకా నగర్, ఫీర్జాది గూడ, నారపల్లి , అలాగే, చర్లపల్లి, జవహర్ నగర్ ప్రాంతాలలో నమోదు కావటం విశేషం. ఈ సంవత్సరం ( 2024)లో కూడా ఇప్పటి వరకు 64 డెంగ్యూ కేసులు నమోదయ్యాయంటే జిల్లాలో ఈ వ్యాధి తీవ్రతను తెలియజేస్తోంది. దీనితో ఈ ప్రాంత ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది.

**సీజనల్ వ్యాధులను ఎదుర్కోవటానికి సిద్దంగా ఉన్నాం**
**: డి.ఎం. అండ్ హెచ్.వో డాక్టర్:టి. రఘునాథ స్వామి**



. సీజనల్ వ్యాధులను ఎదుర్కోవటానికి సిద్ధంగా ఉన్నాం.గత నెల జూన్ 24న సోమవారం లైన్ డిపార్ట్మెంట్స్ తో జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశాన్ని ఏర్పాటు చేశాం. ఇందులో మెడికల్ సిబ్బందిని అప్రమత్తం చేస్తాం. జిల్లాలో దోమల నివారణకు ఫాగింగ్ చేయటం లాంటి చర్యలు చేపట్టేలాగ ఏర్పాట్లు చేశాం. రాఫిడ్ యాక్షన్ టీమ్ లను కూడా సిద్ధంగా ఉంచాం. జిల్లా కలెక్టరేట్ లో 24 గంటలు పనిచేసేలాగ కాల్ సెంటర్ ను అలాగే, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు పనిచేసేలాగా, అర్బన్ పి.హెచ్.సీ లో 12 గంటలు పనిచేసేలా కాల్ సెంటర్ లను ఏర్పాటు చేశాం. ప్రజలు ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే కాల్ సెంటర్ కు ఫోన్ చేసి చెప్పుకోవచ్చు అని మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్: టి. రఘునాథ స్వామి సూచించారు.

## ఇంటి కరెంట్ బిల్ 55 వేలు..!

### ఆందోళనలో వినియోగ దారులు

కీసర,మేజర్ న్యూస్(జులై,07): మేడ్చల్ జిల్లా కీసర మండలంలోని పలు ఇళ్లలో విద్యుత్ మీటర్ల రీడింగ్ తప్పులతడకగా మారడంతో వినియోగదారులు గందరగోళానికి గురవుతున్నారు. మండలంలోని యాద్గార్ పల్లి గ్రామంలో మెట్టు సత్తి రెడ్డి ఇంట్లో ఆదివారం విద్యుత్ శాఖ సిబ్బంది మీటర్ రీడింగ్ తీశారు. స్కానింగ్ మిషన్ ద్వారా రీడింగ్ తీశారు.ఏకంగా బిల్లు రూ.55,348 లువచ్చింది.అంతే కుటుంబ సభ్యులు ఒక్కసారిగా ఆందోనలనకు గురయ్యారు. మీటర్ రీడింగ్ 55 వేల 348 రూ పాయలు బిల్లు రావడమేమిటని బాధితులు ఆందోళన చెందారు. దీంతో సిబ్బందిని విషయం అడుగగా మండల విద్యుత్ సబ్ స్టేషన్ లో విద్యుత్ అధికారిని సంప్రదించండని అన్నారని కుటుంబ సభ్యులు తెలిపారు.మీటర్ రీడింగ్ 34 రోజులకు 310 యూనిట్లు వినియోగం కాగా రీడింగ్ మొత్తం యూనిట్లు 5631 రావడం గమనార్హం.. దీనిలో రీడింగ్ మిషన్ లో టెక్నికల్ సమస్య నా లేక ఇంకా ఏదైనా లోపమా అధికారులే తేల్చాలి.. అని బాధిత విద్యుత్ వినియోగ దారుల కుటుంబ సభ్యులు అంటున్నారు.



విద్యుత్ ఏఈ వివరణ:

దీనిపై విద్యుత్ ఏఈ అనిల్ కుమార్‌ని వివరణ కోరగా..
విద్యుత్ కార్యాలయానికి బిల్ తీసుకుని వస్తే కంప్యూటర్ లో పరిశీలించి తగు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.

# తొలి బోనం ఉత్సవానికి బయలు దేరిన కుమ్మరులు





కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 07): తెలంగాణ ఆషాడ మాసంలో భక్తులు భక్తి శ్రద్దలతో వైభంగా నిర్వహించే భోనాలను ఘనంగా నిర్వహిస్తారు. అనాది వస్తున్న పరంపరలో భాగంగా ఆదివారం నగరంలోని లోయర్ ట్యాంక్ బండ్ వద్దగల కట్టమైసమ్మ అమ్మవారికి రాష్ట్రం నలుమూలల నుండి తరలివచ్చిన కుమ్మరులు అమ్మవారికి 501 బోనాలు భక్తి శ్రద్దలతో సమర్పించారు. కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి, మంత్రులు కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల విజయలక్ష్మీలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గం ప్రెసిడెంట్ బాలయ్య ఆద్వర్యంలో మహేష్, మాజీ సర్పంచ్ కాసుల సురేష్, జాపాల సుధాకర్, మహేశ్వరం, కందుకూరు అధ్యక్షులు రాజు, రవి యూత్ అధ్యక్షుడు ఎగిరశెట్టి నరేష్‌తో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణలో అమ్మవారికి మట్టికుండలోనే సమర్పించి పర్యావరణాన్ని రక్షించాలని కోరారు. ఎగిరశెట్టి రాజు, రాజు, జయమ్మ,సురేష్, పాల్గొన్నారు.

## జల్‌పల్లిలో ఘనంగా ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 07):నాడు కులం పేరుతో బాధపడ్డ మా మాదిగలకు మందకృష్ణ మాదిగ అండతో నేడు మాదిగల గురించి గొప్పగా చెప్పుకునే స్థాయికి ఎదిగిందని జల్ పల్లి మున్సిపల్ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ యంజాల శివకుమార్ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జల్ పల్లి గ్రామంలో దండోరా పతాకాన్ని ఆవిష్కరించి, మందకృష్ణ మాదిగ 60వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. మాదిగల హక్కుల సాధన కోసం ఆవిర్భవించిన ఎమ్మార్పీఎస్ 30 ఏళ్లు పూర్తిచేసుకుందని, మాదిగలను ఏకతాటిపై నడిపిన తమ నేత మందకృష్ణ మాదిగకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో అవమానాలు భరించిన మాదిగలు నేడు ఉన్నత స్థాయికి ఎదిగి ప్రపంచంలోనే మాదిగల సత్తా చాటి,మాదిగల ఐక్యతను తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మాదిగ అధ్యక్షుడు యంజల దేవేందర్, జి ఆర్ దానయ్య, వై నరసింహ, యాదగిరి, రామారావు, జామ సత్యం, వై కుమార్, జ్ఞానేశ్వర్, ఆర్ బాలరాజ్, బి కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### -కాంగ్రెస్ యువనాయకులు వెంకటేశ్‌బాబు

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 7) ః ఉచిత వైద్య శిబిరాలను గ్రామీణ ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ యువనాయకులు కావలి వెంకటేశ్‌బాబు అన్నారు. ఓం సాయిరాం గ్రామ సేవ సాయిసేవ సమితి వనస్థలిపురం సౌజన్యంతో మండల పరిధిలోని అంతారం గ్రామంలో యువనాయకులు వెంకటేశ్‌బాబు ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈవైద్య శిబిరంలో కంటి తదితర రోగాలకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, అవసరమున్నవారికి కంటి అద్దాలు అందజేశారు. ఈసందర్భంగా గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లితే వేల రూపాయాలు ఖర్చు అవుతాయన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. గ్రామాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాల్లో వైద్య పరీక్షలు నిర్వహించుకుని వైద్యులు సూచించిన సలహాలు, సూచనలు పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో దామరిగిద్ద మాజీ సర్పంచ్ మధుసూదన్‌గుప్తా, నాయకులు నరేందర్, లక్ష్మినారాయణ, సంజీవ్‌కుమార్, ఆంజనేయులు, రవి, కిశోర్, దయాకర్, నాగేష్, తరుణ్, సాయిసేవ సమితి సభ్యులు తదితరులు ఉన్నారు.



## బిజెఎంసిలో అన్ని వార్డుల అభివృద్దె లక్ష్యంగా పనిచేస్తాం : మేయర్, డిప్యూటీ మేయర్



గండిపేట్ మేజర్ న్యూస్ (జూలై 07) బండ్లగూడ జాగీర్ మున్సిపాల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ వార్డుకు చెందిన యాదయ్య నగర్, ఇంద్ర నగర్, శ్రీనివాస్ నగర్ కాలనీలలో ఆదివారం సిసి రోడ్డు పనులను ప్రారంభించిన మేయర్ లతా ప్రేమ్ గౌడ్ , డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని అన్ని వార్డులను అభివృద్ధిలో ముందు ఉంచుతామని వెల్లడించారు. ప్రజలకు మౌలిక వస్తువుల కల్పనకు కృషి చేస్తామని అన్నారు. ముఖ్యంగా పేదల నివసించే బస్తీలకు ప్రత్యేక నిధులను కేటాయిస్తామని తెలిపారుఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు తలారి చంద్ర శేఖర్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు షాపురం టింకు రెడ్డి, నాయకులు వినయ్ రెడ్డి, కుమార్ యాదవ్, రాధాకృష్ణ, నరేష్ మరియు కాలనీల అధ్యక్షులు లక్ష్మణ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

**★బాలాపూర్ మండల మాజీ కార్యదర్శి బొర్ర రవి**




బాలాపూర్ మేజర్ న్యూస్( జులై 07):మహా జననేత పీడిత వర్గాల ఆశాజ్యోతి మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని మండల మాజీ ప్రధాన కార్యదర్శి బొర్ర రవి ఘనంగా నిర్వహించారు. బాలాపూర్ మండలంలో మాజీ ప్రధాన కార్యదర్శి బోర్ర రవి మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం మన్యశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మాదిగ దండోరా ఉద్యమం 1994 జులై 7న ఈదుముడి గ్రామంలో మొదలై ఏ బి సి డి వర్గీకరణ ఉద్యమం ఈనాటికీ 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా బాలాపూర్ మండలంలో పెద్ద ఎత్తున మాదిగ దండోరా నాయకులు కార్యకర్తలు కలిసి జండా ఆవిష్కరణ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా మాదిగ దండోరా సోషల్ మీడియా ఇన్చార్జి ఆనంద్ మాదిగ, మండల ఇన్చార్జి తోట్ల శ్రీనివాసు మాదిగ, మస్కూరి శ్రీశైలం మాదిగ, సీనియర్ నాయకులు తిమ్మని గిరిష్ మాదిగ, నేరేడు శ్రీరాములు మాదిగ, ఇబ్రహీం అంజయ్య మాదిగ ,ఆవుల కుమార్ మాదిగ, శ్రీధర్ మాదిగ, వీర్లపల్లి కృష్ణయ్య మాదిగ ,ఆదిలా అమ్రేష్ మాదిగ ,చింతల చిన్న మాదిగ, శ్రీశైలం మాదిగ, డీకే నరసింహ మాదిగ ,జనార్దన్ మాదిగ ,దండోరా సీనియర్ నాయకులు మాదిగ ఆనంద మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



యాచారం మేజర్ న్యూస్ ( జులై 07): యాచారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఈ కార్యక్రమంలో భాగంగా మండల ఇంచార్జ్ మూలిమహేష్ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాదిగల రిజర్వేషన్ కోసం ఎంతో కృషి చేస్తున్నాడని ఈ వేడుకల్లో మాట్లాడుకున్నారు. ఆయన జన్మదిన రోజున ఎమ్మార్పీఎస్, మాదిగల రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భవించడం గొప్ప పరిణామం అని భావించారు.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు రావుల బాబు, చింతుల్ల సాయిలు, జోగు అంజయ్య, మస్కు బద్రి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్ సతీమణి భౌతికకాయానికి నివాళులర్పించిన స్పీకర్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 7) ః సీనియర్ పాత్రికేయుడు బ్యాగరి వెంకటేష్ సతీమణి సంగీత ఆనారోగ్యంతో శనివారం చనిపోయారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఎమ్మెల్యే కాలె యాదయ్య, కాంగ్రెస్ నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్, డీసీఎంఎస్ చైర్మెన్ పి.కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు ఆమె భౌతికకాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆదివారం జరిగిన అంత్యక్రియాల్లో జిల్లాలోని సీనియర్ పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూల 07): మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 30 వసంతాల ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కంద పెద్ద నర్సింహ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళ్ళుర్పించి, దండోరా జెండా ఆవిష్కరించారు. అనంతరం నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ... ఉద్యమంతో పీడిత వర్గాల ప్రజలకు మరెన్నో పథకాలు హక్కులు, ఆర్థిక పరిపుష్టి అందాలని, రాజ్యాంగ పరిరక్షణలో మహనీయుల స్ఫూర్తి అందరి హృదయాల్లో కదిలించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అంబ్కేదర్ యువజన సంఘం నాయకుడు కొమ్మగల్ల నర్సింహ, కొమ్మగళ్ల రాములు, ఆలేటి కృష్ణ, జంగయ్య, యాదయ్య, రాములు, లక్ష్మయ్య, మహిళలు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో పీర్జాదిగూడ ఆదర్శం

- మౌలిక సదుపాయల కల్పనకు పెద్దపీట
- నియోజకవర్గం అభివృద్ధికి కృషి
- శ్రీ సాయి నగర్ కమ్యూనిటి హాల్‌ను ప్రారంభించిన

**ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి**



కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూలై 07): మౌలిక సదుపాయల కల్పన,అభివృద్ధిలో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు పీర్జాదిగూడ కార్పొరేషన్ ఆదర్శంగా నిలిచిందని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదివారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ శ్రీ సాయి నగర్ కాలనీలో నూతన కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు,మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో తెలంగాణ అభివృద్ధిలో దేశంలోని అన్ని రాష్ట్రాలకు దిక్సూచిగా నిలించిందన్నారు. 24 గంటలు నాణ్యమైన కరెంట్,ఫ్లై ఓవర్లు, ఐటి, ఫార్మ, అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని అన్నారు.మిషన్ భగీరథ ద్వారా రిజర్వాయర్లు, ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి ప్రతి గడపకు మంచి నీరు అందించిన ఘనత కె సి ఆర్ గత ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మేడ్చల్ నియోజకవర్గం అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి కొన్ని మాసాలు గడుస్తున్నా ఏ మాత్రం అభివృద్ధి పై దృష్టి పెట్టడం లేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి రవీందర్, ప్రధాన కార్యదర్శి రఘువర్ధన్ రెడ్డి, కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, బచ్చ రాజు, మద్ది యుగేందర్ రెడ్డి,కౌడే పోచయ్య, మధుసూదన్ రెడ్డి, ఏంపల్ల అనంతరెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, అలవాల దేవేందర్ గౌడ్, జావీద్ ఖాన్, డివిజన్ అధ్యక్షులు బాలరాజు, వెంకన్న,శ్రీనివాస్, కిరణ్, మల్లం వెంకటేష్ గౌడ్,సాయి నగర్ అస్సోసియేషన్ అధ్యక్షుడు బింగి ఉపేందర్, ప్రధాన కార్యదర్శి ఆరుట్ల నవీన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వీసీల నియామకంలో ప్రభుత్వ జాప్యం సరికాదు

- ఇంచార్జ్ వీసీలతో యూనివర్సిటీలలో సమస్యలు పరిష్కారం కావు
- పూర్తి స్థాయి వీసీ లతోనే యూనివర్సిటీలలో విద్యా ప్రమాణాలు మెరుగుపడుతాయి
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్



మేడిపల్లి మేజర్ న్యూస్ (జూలై 07): తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల ( వీసీ) ల నియామకం చేయడంలో ప్రభుత్వం చేస్తున్న జాప్యం వల్ల యూనివర్సిటీలల్లో విద్యా ప్రమాణాలు తగ్గనున్నాయని , ప్రభుత్వం సీనియర్ ఐఏఎస్ అధికారులకు మే 21వ తేదిన రాష్ట్రంలోని యూనివర్సిటీలకు అదనపు బాధ్యతలు ఇస్తూ ఇంచార్జ్ వీసీలుగా నియమించిందని అన్నారు.దాదాపు రెండు నెలల క్రితమే యూనివర్సిటీ వీసీ పోస్టుల కోసం దరఖాస్తులు స్వీకరించిందని, కేవలం 15 రోజులు మాత్రమే ఇంచార్జి వీసీ లు అని ఆలోపు సెర్చ్ కమిటీల సమావేశాలు ఏర్పాటు చేసి పూర్తి స్థాయి విసీలను నియమిస్తామని చెప్పిన ప్రభుత్వం ఎందుకు సెర్చ్ కమిటీ సమావేశాలు నిర్వహించేలా, వీసీ ల నియామకాలు జరిగేలా దృషి పెట్టడం లేదని వారు ప్రశ్నించారు, ఐఏఎస్ ఇంచార్జ్ వీసీలకు ఇప్పటికే వారికి శాఖల పరమైన పూర్తి బాధ్యతలు ఉన్న నేపథ్యంలో వారిని ఎక్కువ కాలం ఇన్చార్జ్ వీసీలుగా ఉంచవద్దని వారిని విద్యార్థులు కలిసి సమస్యలు చెప్పలేరని,యూనివర్సిటీ లో వారు సరైన నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారని పేర్కొన్నారు.ఇంచార్జ్ వీసీల వల్ల యూనివర్సిటీలో విద్యా ప్రమాణలు మెరుగు పడవని,విద్యా సంవత్సరం ప్రారంభం అయిన నేపథ్యంలో యూనివర్సిటీ లకు పూర్తిస్థాయి వీసీలను నియమిస్తూ,అన్ని సెర్చ్ కమిటీలు సమావేశం అయి, వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనివర్సిటీలకు త్వరితగతిన పూర్తి స్థాయి వీసీ లను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నామినేట్ పదవుల్లో తెలంగాణ ఉద్యమకారులకు ప్రత్యేక గుర్తింపు

- మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముదావత్ చందర్, డైరెక్టర్ నరేష్ రాథోడ్



మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్ రాథోడ్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ముదావత్ చందర్,

బషీరాబాద్ మేజర్ న్యూస్ (జులై 07): ప్రత్యేక రాష్ట్ర సాధనలో అనేక కేసులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందని తెలంగాణ ఉద్యమకారులు బషీరాబాద్ ముదావత్ చందర్, నరేష్ రాథోడ్ అన్నారు. 10 సంవత్సరాల పాలనలో ఒక్కరోజు కూడా ఉద్యమకారుల ప్రస్తావన లేకుండా పోయిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో కనివిని ఎరుగని రీతిలో అనేక పోరాటాల ద్వారా రాష్ట్రం సాధించుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా ఎనలేని కృషిచేసిన ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వడం తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కృషి పిఏసిఎస్ వైస్ ఛైర్మెన్ అజయ్ ప్రసాద్ కృషి మరువనిదన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన సమయంలో సకలజనుల సమ్మె, వంటవరపు, బందులు, రాస్తా రోకలతో కూడిన కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో బషీరాబాద్ మండల ప్రాంతంలో కూడా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారులుగా గుర్తించి మార్కెట్ కమిటీ నామినేట్ పదవులలో వైస్ చైర్మన్‌గా ముదావత్ చందర్, డైరెక్టర్ గా నరేష్ రాథోడ్, ఉద్యమకారులుగా గుర్తించి నామినేట్ పదవులు ఇవ్వడం ఆనందం కలిగించే విషయం అన్నారు.

## కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో విద్యార్థులకు ఇబ్బందులు



కుదురుమళ్ల పాఠశాల ఆవరణలో నిలిచిన వర్షపు నీరు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 7):
మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా మంజూరైన నిధులతో కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని దుద్యాల మండలం కుదురుమళ్ల గ్రామంలో పాత పాఠశాల భవనాన్ని తొలగించి నూతన భవనాన్ని నిర్మించారు. కూల్చిన పాత భవనం రాళ్లు, మట్టిని తొలగించకపోవడంతో విష సర్పాలకు అవాసంగా మారే దుస్థితి నెలకొందని గ్రామస్థులు మడిగే శ్రీనివాస్, పెద్ద లక్ష్మణ్, శ్రీనివాస్, నర్సిములు అన్నారు. ఓ వైపు అధికారులు ప్రభుత్వ పాఠశాలల దగ్గర ఎలాంటి చెత్తచెదారం లేకుండా చూడాలని చెబుతున్నా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో విద్యార్థులకు గ్రహపాటుగా మారిందన్నారు. పాఠశాల ఆవరణలో వర్షపు నీరు నిలిచి ఉండటంతో విద్యార్థులు ఆటలు ఆడుకోవాలంటే ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి, సదరు కాంట్రాక్టర్‌కు తెలిపినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మన ఊరు–మనబడి కార్యక్రమంలో మంజూరైన నిధులు పూర్తి స్థాయిలో ఖర్చు చేయకుండా నామమాత్రపు పనులతో చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. అధికార పార్టీ కాంట్రాక్టర్ కావడంతో తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పాఠశాల ఆవరణలో రాళ్లు, మట్టిని తొలగించాలని డిమాండ్ చేశారు.

## నేడు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

- మాలి విజయ్‌కుమార్



దోమ, మేజర్‌న్యూస్ (జులై 07): దోమ మండలకేంద్రంలోని రైతు వేదికలో నేడు సాయంత్రం4-00గంటలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని దోమ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దోమ మండలప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు హాజరుకావాలన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



ఎమ్మార్పీస్ ఆవిర్భావ దినోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జులై 7): ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం మహజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు పి.ఆనంద్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చౌరస్తాలో జెండాను ఆవిష్కరించారు. అదే విధంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిక జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30 సంవత్సరాలు అవుతుందని తెలిపారు. ఎన్నో మలుపులు తిరిగిన ఎమ్మార్పీస్ ఉద్యమంతో ఎన్నో సంక్షేమ పథకాలను కులాలకు అతీతంగా పేద ప్రజలకు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్కప్ప, కార్యదర్శి ఆర్.అంజి, కొడంగల్ మండల అధ్యక్షుడు అశోక్, దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు నరేందర్, నాయకులు శ్రీగౌడ్, నాగప్ప, క్రిష్ణ, భీమేశ్, ఎంఎస్ఎఫ్ నాయకులు మహేశ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంప్యూటర్ పరీక్షలు



కొడంగల్, మేజర్ న్యూస్ (జులై 7): కొడంగల్ పట్టణంలోని ఏఎస్ కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో కంప్యూటర్ శిక్షణ పొందిన విద్యార్థులకు ఆదివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలు నిర్వహించినట్లు శిక్షణ కేంద్రం నిర్వాహకుడు పద్మనాభారెడ్డి తెలిపారు. లాంగ్ టర్మ్ కోర్సులు పీజీడీసీఏ, సీడీఈవో, ఏడీటీజీఎస్‌టీ పూర్తి చేసుకున్న 55 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 40 మంది హజరైనట్లు తెలిపారు.

## సంస్కృతి టౌన్ షిప్‌లో వైభవంగా జగన్నాథ రథోత్సవం



రథాన్ని లాగుతున్న మాధవి లత, కొండల్ రెడ్డిలు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జులై 07) :
పోచారం మున్సిపాలిటీ పరిధి సంస్కృతి టౌన్ షిప్‌లో ఆదివారం స్థానిక కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాద్ రావు ఆధ్వర్యంలో జగన్నాథ రథోత్సవం రంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్ధి మాధవి లత, స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కౌన్సిలర్ మెట్టు బాల్‌రెడ్డి తదితర నాయకులు పాల్గొని ప్రత్యే పూజలు చేశారు. అనంతరం మాధవి లత, బోయపల్లి కొండల్ రెడ్డిలు మొదట రథాన్ని తాళ్ళతో లాగి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టౌన్ షిప్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ పెద్దలు, స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సురక్షితమైన నీటిని ప్రజలకు అందించడం అభినందనీయం

## గుల్మోహర్ పార్క్‌లో ఆర్‌ఓ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గల్మహర్ కాలనీ పార్క్ లో హెచ్ఎస్‌బీసీ ఇండియా, ది సోషల్ ల్యాబ్ యునైటెడ్ వే ముంబై వారి సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ ఓ ప్లాంట్ ను ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి , మాజీ కార్పొరేటర్ సాయి బాబా లు ముఖ్యఅతిథిలుగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గుల్ మోహర్ పార్క్ లో బోర్ వాటర్ ను శుద్ధిచేసి కాలనీ అవసరాలకు వాడుకునేందుకు వీలుగా పార్క్ కు వచ్చే వారి కోసం దాహార్తి తీర్చడానికి ఈ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. కాలనీ పార్క్ లో విరివిగా మొక్కలు నాటి పచ్చదనంతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణంలో నివసిస్తున్నారు అని, ఎంతో మందికి ప్రేరణ గా నిలిచారు అని , బోర్ నుండి వచ్చే నీటిని ఆర్ ఓ ప్లాంట్ ద్వారా మంచి నీటిగా శుద్ధి చేసి కాలనీ అవసరాలకు వాడుకోవడం చాలా అభినదించదగ్గ విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎల్ సంస్థ ప్రతినిధి కాశీ విశ్వనాథం, యూబీడి డైరెక్టర్ విక్రమ్ చంద్ర , మాజీ కౌన్సిలర్ రామస్వామి యాదవ్ , గుల్ మోహర్ కాలనీ ప్రెసిడెంట్ ఖాసీం , గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి,జనరల్ సెక్రెటరీ ఆనంద్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ మోహన్ రావు, వైస్ ప్రెసిడెంట్ రఘు రాము, వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ చారి, సభ్యులు పెంటోజీ, శేఖర్ రావు, రాణి విక్టోరియా, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, శ్రీధర్ రెడ్డి, కృష్ణ చారి, చలమరెడ్డి , నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు రామచందర్ యాదవ్, ఉపాధ్యక్షులు రాయుడు, సీనియర్ నాయకులు నరసింహ రావు, ప్రభాకర్, రమేష్, రంగస్వామి, విష్ణు, సురేష్, చిన్న, శివ రాజు, శ్రీను, యాదయ్య, నర్సింగ్ రావు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా హెల్త్ క్యాంప్‌కు విశేష స్పందన



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తారా సంస్థ నిర్వాహకులు కరణం శివ గణేష్ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ చందానగర్, శ్రీ క్లినిక్ జెపి నగర్ సంయుక్తంగా బాచుపల్లి కెఆర్ సిఆర్ కాలనీ రోడ్ నెంబర్ 4 సాయి తరంగిణి అపార్ట్మెంట్ నందు మెగా హెల్త్ క్యాంప్ ఆదివారం రోజున ఉదయం 8 గంటల నుండి 2 గంటల వరకు దిగ్విజంగా నిర్వహించగా విశేష స్పందన వచ్చిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన డాక్టర్లకు వారి స్టాప్ కు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు డాక్టర్ అనిల్, ప్రవీణ్ కుమార్, జమదగ్ని, చంద్రశేఖర్ రెడ్డి, సంజీవ్, సురేష్ నాయుడు, శ్రీను, ప్రత్యేకించి ఈ కార్యక్రమానికి సపోర్ట్ చేసిన బిజెపి నాయకురాలు సుహాసినికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నాం : కె.పి. వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ పేర్కొన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 129 సూరారం డివిజన్ కార్తీక్ నేచర్ స్పేస్ వెంచర్ వాసులు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొని ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ కార్తీక్ నేచర్ స్పేస్ వెంచర్లో మౌలిక వసతులైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్డు పనులకు వ్యయ ప్రణాళికలను అధికారుల రూపొందించారని త్వరలోనే పనులకు శ్రీకారం చుడతామన్నారు. అంతేకాక నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్తీక్ నేచర్ స్పేస్ వెంచర్ వాసులు నేటి ఈనాడు ఎడిటర్ కళ్యాణ్ రాజు, అనిల్ కుమార్, వెంకట్ రెడ్డి, పవన్, మూర్తి, తిరుపతి గోపాల్ రెడ్డి, నాగేశ్వర్ రావు, భాస్కర్, యోగేందర్, రవి తేజ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మానాన్నలు దేవుళ్లతో సమానం : ఎస్.మల్లారెడ్డి







నిజాంపేట్ మేజర్ న్యూస్ : అమ్మానాన్నలు దేవుళ్లతో సమానమని, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు సేవ చేయలేనివాడు సృష్టిలోని ఆలయాలన్నింటినీ దర్శించుకున్నా పుణ్యం లభించదని ఎస్.మల్లారెడ్డి తెలిపారు. ఆదివారం భగవద్గీత జాగరణ ఫౌండషన్ ఆధ్వర్యంలో భౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో అమ్మ నాన్న పాద పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెలంగాణ బీజేపీ ఉపాధ్యక్షులు ఎస్.మల్లారెడ్డి, ఆధ్యాత్మిక గురువు గీతా ప్రచారకులు యోగేష్ ప్రభు, భౌరంపేట్ బిఆర్ఎస్ కౌన్సలర్ బుచ్చిరెడ్డి, బీజేపీ కౌన్సిలర్ పీసరి కృష్ణా రెడ్డి, బీజేపీ జిల్లా నాయకులు గోనె మల్లారెడ్డిలు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు, సెర్టిఫికెట్స్, భగవద్గీత గ్రంధాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు గుడ్ల జగదీష్, నాగశేషు, గోటికే శివ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# చిలకలగూడా కట్ట మైసమ్మ నూతన ఆలయ కమిటీని సన్మానించిన బీజేపీ నాయకులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు రవిప్రసాద్ గౌడ్ చిలకలగూడా కట్ట మైసమ్మ పోచమ్మల దేవాలయాలకు నూతన గుడి చైర్మన్ గా నియమితులైన గుంటి కృష్ణ మరియు ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులను మరియు గుడి యొక్క హక్కు దారులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ఈ నెల 28వ తేదీ బోనాల జాతరను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించి గుడికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జె. దేవేందర్ యాదవ్, జగన్ రెడ్డి, తిరుమల చార్యలు, రవిశంకర్, చోట ప్రభు, రాజు, యాదగిరి, బట్టల శ్రీను మరియు గుడి యొక్క హక్కుదారులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్.. కాప్రా, వీర శైవా సమాజం నూతన కమిటీ అధ్యక్షుడు ప్యాట జ్ఞానేశ్వర్, గౌరవ అధ్యక్షులు యావపురం విశ్వనాథం ఆధ్వర్యంలో ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కమిటీ సభ్యులను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వీరశైవుల అభ్యున్నతికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గంగా ఈశ్వరయ్య, కోశాధికారి కత్తి శివానంద్, ఉపాధ్యక్షులు ఉత్పత్తి శ్రీశైలం, నమస్కరి శివ, సిద్దేశ్వర్, సహాయ కార్యదర్శులు శంభు లింగం, కార్యానిర్వహక కార్యదర్శిలు మటమ్ శివకుమార్, కే ప్రవీణ్, జగదీష్, కొప్పునూరు రాజేష్, యావపురం రవి, షాపూర్ నగర్ వీరశైవులు బి నాగరాజు గౌడ, రుద్రకుమార్, అమర్నాథ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..భవానినగర్ మాజీ అధ్యక్షులు,సీనియర్ సిటిజన్ అధ్యక్షులు కీర్తి శేషులు ఎజికే రాజు ధశదిన కర్మ కార్యక్రమంలో అదివారం మాజీ కార్పోరేటర్ కోత్తరామారావు పాల్గోన్ని శ్రధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శేఖర్,మురలీ పంతులు,వెంకట్ రాజు,శ్రీరాములు,సదాలక్ష్మీ,చిరంజీవి,రామకోటేశ్వర్ రావు,రాజు,రమణ ,కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గోన్నారు.

# నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డిని సత్కరించిన దళిత రత్న అవార్డు గ్రహీత రాజు వస్తాద్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్‌ః గోల్కొండ కోటలోని శ్రీజగదాంబిక మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలకు విచ్చేసిన నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డిని దళిత రత్న అవార్డు గ్రహీత రాజు వస్తాద్ మర్యాద పూర్వకంగాను ఆయననుల్పి శాలువాకప్పి ఘనంగా సత్కరించి, మెమోంటోను అందజేశారు. ఈ సందర్భంగా రాజు వస్తాద్ మాట్లాడుతూ ప్రతి ఏటా గోల్కొండ కోటలోని శ్రీజగదాంబిక మహంకాళి అమ్మవారి నెల రోజులపాటు కొనసాగే బోనాల ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో ముగియడంలో నగర పోలీసు ఉన్నతాధికారుల, అధికా రుల,పోలీసు సిబ్బంది సహకారం ఎంతో ఉందని ఆయన గుర్తు చేశారు.

# ‘ఓలేటి’ ఊసులు, ఊహలు కవిత్వం ఆవిష్కరణ

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః ‘కొన్ని ఊహలు ఇంకొన్ని ఊహలు’ కవిత్వం పుస్తకం రవీంద్రభారతిలో ఘనంగా ఆవిష్కరణ జరిగింది. తెలంగాణప్రభుత్వ పూర్వ సలహాదారు డా.కేవీరమణాచారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చెప్పడమే కాదు చెప్పినవి ఆచరించినపుడే మనిషి గొప్పవాడవుతాడని అన్నారు. ఓలేటి పార్వతీశం మంచి కవిత్వం రాసారని, పూలనవ్వుల్ని పట్టుకున్న ఈ కవిత్వం గొప్పదన్నారు. మహాకవి నగ్నముని మాట్లాడుతూ కవులు పుడతారని, తయారు కారని, ఎక్కడా కవిత్వ ఫ్యాక్టరీలు లేవన్నారు. క వులు బాగా ఉన్నారని, ప్రచురించే పత్రికలే లేవన్నారు. డా.ఏనుగు నర్సింహారెడ్డి కవి సభకు అధ్యక్షత వ హించారు. ప్రముఖ కవయిత్రి శైలజామిత్ర మాట్లాడుతూ పుస్తకంలోని పలు కవితలను చదివి విన్పంచారు. అనుకరిస్తే కవులు తయారవరని, కవిత్వ సృజన సహజమైందని ఆమె అన్నారు. కిన్నెర సంస్థ రఘురాం ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.

# కుల రహిత సమాజమే డాక్టర్ అంబేద్కర్ లక్ష్యం

● బహుజనులు రాజ్యాధికారం సాధిస్తేనే దేశ అభివృద్ధి సాధ్యం ● విజయవంతంగా 281వ వారం జ్ఞానమాల ● అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, నత్తి మైసయ్య

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూలై 07): కుల రహిత సమాజమే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లక్ష్యమని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య అన్నారు. మైసయ్య ఆధ్వర్యంలో బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించే కార్యక్రమం 281 ఆదివారాలుగా విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర కమిటీ సభ్యులు మాజీ మావోయిస్టు శ్రీరాముల శ్రీనివాస్, పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీరాముల శ్రీనివాస్ మాట్లాడుతూ కులరహిత సమాజమే అంబేద్కర్ ఏకైక లక్ష్యమని, స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచిన ఇంకా కులాలు,మతాల పేరుతో చంపుకుంటున్నారని, భారత రాజ్యాంగం భారతీయులందరికీ సమానమైన హక్కులు విధులు కల్పించినప్పటికీ బడుగు బలహీన వర్గాలు ఇప్పటికి అట్టడుగు స్థానంలోనే ఉన్నాయని,ధనికులు ఇంకా ధనవంతులవుతున్నారని పేర్కొన్నారు. దళిత బహుజనులు ఏకమై రాజ్యాధికారం సాధించినప్పుడే అంబేద్కర్ కన్న కలలు సహకారం అవుతాయని శ్రీరాముల శ్రీనివాస్ అన్నారు. అనంతరం నత్తి మైసయ్య ప్రసంగిస్తూ అంబేద్కర్ ఆశయాలను ఆకాంక్షలను నేటి తరానికి అందించడానికి నిరంతరం కృషి చేస్తున్నామని వచ్చే ఎన్నికల్లో బహుజనుల రాజ్యాధికారం లక్ష్యంగా పనిచేస్తామని ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు మైసయ్య,నత్తి విజయ్ కుమార్,కమగల బాబు,కంచి సతీష్,సవరపు బయన్న,జై భీమ్ అజయ్, తదితరులు పాల్గొన్నారు.


జ్ఞానమాలలో పాల్గొన్న నాయకులు

# రాఘవేంద్ర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు

● నూతనంగా ఎన్నికైన కొత్త కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సబితా రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( జూలై 07): రాఘవేంద్ర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం నాడు బ్యాలెట్ పేపర్ ద్వారా జరపడం జరిగింది. నూతనంగా ఎన్నికైన కమిటీకీ మాజీ మంత్రి నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రా రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. రాఘవేందర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సురూరు బాలరాజు, ప్రధాన కార్యదర్శి విజయకుమార్, కోశాధికారి రాంప్రసాద్, ఎన్నికల్లో ఏసుకోబడ్డారు. అనంతరం మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డిని కాలనీవాసులు మర్యాదపూర్వకంగా కలిసి ఆమె ఆశీర్వాద పొందారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆర్గాల కామేష్ రెడ్డి, నాయకులు సిద్దాల అంజయ్య కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ప్రజలలో ఉన్న ప్రజా ప్రతినిధులను ప్రజలు ఎప్పటికి విస్మరించలేరు - టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర


సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జులై 07) : ప్రజలతో కలిసి ఉన్న ప్రజా ప్రతినిధులను ప్రజలు ఎప్పటికి ఆదరిస్తారని కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె రాజేష్ ఆధ్వర్యంలో ఆదివారం మాజీ ప్రజా ప్రతినిధులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వజ్రేష్ యాదవ్ పాల్గొని మేడ్చల్ మల్కాజిగిరి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డితో పాటు మాజీ వైస్ ఎంపీపీ కర్రె జంగమ్మ, మాజీ ఎంపీటీసీలను, స్థానిక మాజీ ఉపసర్పంచ్ చెట్టిపల్లి గీత ముత్యం, మాజీ వార్డు సభ్యులను పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. అనంతరం వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ పదవులు ఉన్నా లేకున్నా ప్రజా సమస్యలపై నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. అంతకు ముందు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి మాట్లాడుతూ ఘట్‌కేసర్ మండల ప్రజలు జడ్పీటీసీగా గెలిపించడంతోనే జిల్లా పరిషత్ చైర్మన్ కాగలిగానని అన్నారు. కరోనా సమయంలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఎన్నో సేవలు అందించడం జరిగిందని, ఐదేళ్ళు ప్రజలకు సేవలు చేసుకునే అవకాశం కల్పించిన మండల ప్రజలకు, జిల్లా ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పదవి ఉన్నా లేకున్నా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వర్కాల రాములు గౌడ్, మాజీ ఉపసర్పంచ్‌లు మట్ట విష్ణు గౌడ్, కర్రె అశోక్, వార్డు సభ్యులు రాయబండి నవీన్, బండిరాల శ్యామ్, అంబటి సంధ్య, నల్ల రజిత, నల్ల అరుణ, ఒరుగంటి సరళ, మాజీ కో ఆప్షన్ సభ్యులు మోటకట్ల భద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చంద్రమోని మధు, రాజ్ కుమార్, నాగులపల్లి శ్రీనివాస్, బొడిగె బలేష్ కురుమ, మహిళా అధ్యక్షురాలు సి.హెచ్.వరలక్ష్మీ, వరకాల సునిత, యూత్ నాయకులు పర్వతం రాఘవ చారీ, అంబటి అజయ్ గౌడ్, బుర్ర రుషిగౌడ్, వర్కాల బాలరాజ్ గౌడ్, వరకాల మహేష్ గౌడ్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


మాజీ ఎంపీపీ కర్రె జంగమ్మను సన్మానిస్తున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డిలు.


మాజీ జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డిని సన్మానిస్తున్న వజ్రేష్ యాదవ్

కలెక్టర్ సారూ...

# ప్రభుత్వ భూమిని కాపాడండి

● ప్రభుత్వ భూమిలో వేసిన రోడ్డును తొలగించుటలో రెవెన్యూ అధికారులు విఫలం



పెద్దెముల్, మేజర్‌న్యూస్ (జులై 07): పెద్దేముల్ మండల పరిధిలోని జనగాం గ్రామ శివారులో గల ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 178లో ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి తను కొనుగోలు చేసిన పట్టా భూమిలోకి వెళ్లేందుకు ప్రభుత్వ భూమిలో లావుని పట్టా కలిగిన వ్యక్తి తో రోడ్డు నిర్మాణానికి సంబంధించి లోపాయికారి ఒప్పందం కుదుర్చుకొని రోడ్డును అక్రమంగా నిర్మించారు. ఈ కథనం సూర్య దినపత్రిక లో (ప్రభుత్వ భూమిలో యథేచ్చగా రోడ్డు నిర్మాణం )అనే కథనానికి, పెద్దేముల్ రెవిన్యూ అధికారులు స్పందించారు. శనివారం పెద్దేముల్ ఏంఆర్ఓ కిషన్ తన సిబ్బందితో కలిసి అక్రమంగా నిర్మించిన రోడ్డు దగ్గరికి వెళ్లి రోడ్డును తొలగించే ప్రయత్నం చేశారు. కాగా రియల్ వ్యాపారి ఆ రోడ్డు దగ్గరికి తన అనుచరులను పంపించి రోడ్డును తవ్వడం అడ్డుకున్నారు. ఆ భూమిలో లావుని పట్టా కలిగిన వ్యక్తి కుమారుడు అక్కడికి వచ్చి...రోడ్డును తొలగించకుండా అడ్డుకొని నా నా హంగామా చేశారు. కానీ ఆ రోడ్డు నిర్మాణం వెనుక ఒక రియల్ వ్యాపారి ఉండటం, అది తెలిసి కూడా రెవిన్యూ అధికారులు ఆ రియల్ వ్యాపారి బెదిరింపులకు లొంగి సగం రోడ్డును మాత్రమే తొలగించి రియల్ వ్యాపారికి సహకరిస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వ భూమిని ఆక్రమించడం చట్టరిత్యా నేరం అయినప్పటికి అలాంటి అక్రమార్కులపై రెవెన్యూ అధికారులు మౌనం వహించడం విడ్డూరం. ఒక మండలానికి ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ అయిన మండల రెవిన్యూ అధికారే స్వయంగా వెళ్లినా కూడా ఆ రియల్ వ్యాపారికి తలొగ్గి సగం రోడ్డును మాత్రమే తొలగించడంపై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. అక్రమానికి పాల్పడిన వారిపై ఎలాంటి చర్యలైన తీసుకునే అధికారం కలిగివుండి కూడా ఇలా సగం రోడ్డును మాత్రమే తొలగించి చేతులు దులుపుకొని వెనుదిరగడం ఆశ్చర్యానికి గురి చేస్తుందని స్థానికులు మండిపడుతున్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి పెద్దేముల్ మండలంలో జరుగుతున్న అక్రమాలను అరికట్టి అక్రమార్కులపై కొరడా ఝులిపించి అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.


అధికారులతో వాగ్వాదం చేస్తున్న వ్యక్తులు

# ఏళ్లు గడుస్తున్నా అభివృద్ధికి నోచుకోని తొర్రూర్ హెచ్ఎండిఎ లేఅవుట్

## అసోసియేషన్ అధ్యక్షులు కొండ్రు పురుషోత్తం



తుర్కయంజాల్, మేజర్ న్యూస్, (జులై 07) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూరు సర్వే నెంబర్ 383/1 లో మూడు విడతల్లో సుమారుగా 392 ప్లాట్లు విక్రయించి రూ.500 కోట్లు ఆర్జించిన ఇప్పటి వరకు లేఅవుట్ లో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని, హెచ్ఎండిఏ రాక్ హిల్స్ కౌంటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కొండ్రు పురుషోత్తం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం కొండ్రు పురుషోత్తం ఆధ్వర్యంలో అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండ్రు పురుషోత్తం మాట్లాడుతూ ఇప్పటికి 28 నెలల కాలం పూర్తి కావస్తున్న హెచ్ఎండిఏ, ఎస్టేట్, ప్లానింగ్ ఇంజనీరింగ్ విద్యుత్ విభాగ అధికారుల నిర్లక్ష్యం కారణంగా లేఅవుట్ అభివృద్ధికి ఆటంకంగా మారిందని, సంబంధిత అధికారి వీరా రెడ్డి, ప్లానింగ్ డైరెక్టర్ కె.శ్రీనివాస్, చీఫ్ ఇంజనీరింగ్ పరంజ్యోతి సభ్యుల ద్వారా వారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ప్లాటు కొనుగోలు చేసిన వారు ఇటు అమ్ముకోలేక, కట్టుకోలేక మానసిక శోభకు గురవుతున్నామని , ఇండ్ల నిర్మాణం కోసం కోట్ల రూపాయలు బ్యాంకు నుంచి రుణాలు తీసుకున్న కనీసం మౌలిక సదుపాయాలు రోడ్లు, విద్యుత్, మంచినీరు,డ్రైనేజీ మొదలైన లేఅవుట్లో బ్యాంకు నిబంధనలకు ఇల్లు కట్టుకోలేక నష్టానికి ప్లాట్లు అమ్ముకోలేక అధిక వడ్డీ భారంతో సతమతం అవుతున్నామని వారు అన్నారు. హెచ్ఎండిఏ అధికారుల పర్యవేక్షణ లోపం నిర్లక్ష్యంతో అక్రమ దారులు లేఅవుట్ కామన్ ఏరియాలలో అక్రమాలకు దిగుతున్నారని ఈ విషయంపై హెచ్ఎండి అధికారులు దృష్టికి అసోసియేషన్ సభ్యులు తీసుకెళ్లినప్పటికీ హెచ్ఎండి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అనిల్ రెడ్డి అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.